# ‘గీతం’కు అంతర్జాతీయ అవార్డు

**పటాన్‌చెరు:** గీతం వర్సిటీకి చెందిన హైదరాబాద్ బిజినెస్ స్కూల్ అధ్యాపకుల అధ్యయనానికి ప్రపంచస్థాయి గుర్తింపు లభించింది. లెక్చరర్లు డాక్టర్ సునీత మెహతా, డాక్టర్ రాధిక రామంచి అధ్యయన నివేదిక ‘బేర్‌ఫుట్ కాలేజీ ఆఫ్ తిలోనియా: లైటింగ్ ఆఫ్ రూరల్ లైవ్స్ ఇన్ అండర్ డెవలప్డ్ కంట్రీస్’ ఐఎస్‌బీ-ఐవీ లీగ్ ప్రపంచ పోటీలో ద్వితీయ బహుమతి గెలుచుకుంది. ఈ విషయాన్ని డీన్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై.లక్ష్మణ్‌కుమార్ మంగళవారం వెల్లడించారు. బహుమతి కింద 3 వేల డాలర్ల నగదు పురస్కారాన్ని అందుకోనున్నట్లు తెలిపారు. బహుమతి పొందిన హెచ్‌బీఎస్ అధ్యాపకులను గీతం వర్సిటీ సిబ్బంది, హెచ్‌బీఎస్ అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.